


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి


మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
శనివారం 23 నవంబరు 2024


# సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ

## పారదర్శకంగా నిర్వహించాలి

- జిల్లాలో సామాజిక, ఆర్థిక, విద్య రాజకీయ, కుల సర్వే 91.31% పూర్తి
- 2,04,624 కుటుంబాలకు సర్వే చేయడం జరిగింది.
- కలెక్టరేట్ కార్యాలయం నుండి సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ పై
- సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించిన

: కలెక్టర్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మిగతా 5లో

## వాలీబాల్ అకాడమీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్ ఏం.మను చౌదరి



మిగతా 5లో

## ఈనెల 23, 24 తేదీలలో ప్రత్యేక

### ఓటరు నమోదు క్యాంపెనింగ్



- అన్ని పోలింగ్ కేంద్రాలలో ఓటరు నమోదు

- జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండే వారందరూ దరఖాస్తు చేసుకోవాలి

: జిల్లా ఎన్నికల అధికారి / కలెక్టర్ క్రాంతి వల్లూరు.

మిగతా 4లో

## జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన 2024-25



మిగతా 5లో

## క్రీడలు మనో ధైర్యాన్ని, మానసిక ఉల్లాసాన్ని కల్గిస్తాయి

జిల్లా కలెక్టర్ ఏం.మను చౌదరి



మిగతా 4లో

## ప్రతి విద్యార్థికి శాస్త్రీయ వైఖరిని పెంపొందించే విధంగా గ్రౌండ్ బేస్ లెర్నింగ్

: జిల్లా కలెక్టర్ రాహుల్



మిగతా 5లో


సూర్య
www.suryaa.com
విలేకరులు కావలెను
ఈ క్రింది జోన్‌లలో పనిచేయుటకు విలేకరులు కావలెను. వార్తా సేకరణలో అనుభవం, వార్తా రచనపై ఆసక్తి, ప్రజా సమస్యలపై అవగాహన, చొరవవున్న యువకులకు ప్రాధాన్యం ఇవ్వబడును.
కావలసిన సెంటర్లు
గుమ్మడిదల, అమీన్‌పూర్, కంది, సంగారెడ్డి, సదాశివపేట, కోహిర్, జహీరాబాద్, మునిపల్లి, మొగుడంపల్లి, నారాయణఖేడ్, సిర్గాపూర్, మానూర్, నాగలిగిద్ద, కంగ్టి, నిజాంపేట్, హత్నూర్, చౌటుకూరు, వట్‌పల్లి, ఝరాసంగం.
ఆసక్తి గల అభ్యర్థులు
సంప్రదించవలసిన ఫోన్ నెం. 9949922815
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

## వరి కొయ్యలను కాల్చవద్దు

### - వ్యవసాయ విస్తరణ అధికారి శివకుమార్

కోహెడ మేజర్ న్యూస్ :కూరెళ్ళ, పరివెద శనిగరం గ్రామలలో వరికొయ్యలను కాల్చడం వల్ల కలిగే నష్టాల గురించి వ్యవసాయ విస్తరణ అధికారి శివకుమార్ అవగాహన సదస్సు నిర్వహించారు. వరి పంట కోత తర్వాత రైతులు తమ పొలంలోని వరికొయ్యలని కాలుస్తూ యాసంగి పంటకు సిద్ధమవుతున్నారు దానివల్ల భూసారం దెబ్బతింటుంది అలాగే అవసరమైన సూక్ష్మజీవులు చనిపోయి దిగుబడులపై తీవ్ర ప్రభావం పడుతుంది దీనిపై వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నిప్పుతో భూసారం దెబ్బతింటుందని సాగు ఉపయోగపడే పోషకాలైన నైట్రోజన్ ఫాస్ఫరస్ పొటాషియం వంటి పోషకాలు ఆవిరైపోవడంతో పాటు భవిష్యత్తులో పంట దిగుబడిపై ప్రతికూల ప్రభావం



పడుతుంది దానివల్ల రైతులకు ఊపిరితిత్తుల సంబంధిత సమస్యలు తలెత్తుతున్నాయి నిప్పుతో మట్టిలోని సూక్ష్మజీవులు దెబ్బతిని మట్టి జీవచక్రం అస్తవ్యస్తమవుతుంది నీటిని నిలువ చేసుకునే సామర్థ్యం తగ్గిపోయి పంటలకు ఎక్కువ నీరు అవసరం అవుతుందని అన్నారు .ఈ కార్యక్రమంలో రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాలవిహార్ పార్క్ సుందరీకరణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ పుష్ప నగేష్

రామచంద్రపురం మేజర్ న్యూస్ : రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ వద్ద ఉన్న బాలవిహార్ పార్క్ లో సుమారు 50.00 లక్షలతో పార్క్ సుందరీకరణ పనులు జరుగుతున్న సందర్భంగా స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగ ఏఈ ప్రభు,స్థానిక నాయకులతో కలిసి చివరిదశలో ఉన్న పనులను పరిశీలించి పర్యటించడం జరిగింది.పార్క్ లో పూర్తి అయినా నూతన వాకింగ్ ట్రాక్,కట్టడం ప్రారంభం అయినా గజిబో(యోగ చేసే స్థలం) పరిశీలించడం జరిగింది.అలాగే త్వరలోనే ఓపెన్ జిమ్,ప్లే ఆపరేటర్స్,గేట్,పార్క్ కమాన్,వాల్ పెయింటింగ్,బట్టర్ ఫ్లై లైటింగ్,చైర్స్,గాంధీ విగ్రహానికి సుందరీకరణ ఇతర ఇతర పనులు జరగనున్నాయి అని కార్పొరేటర్ తెలిపారు.వారితో ఏఈ ప్రభు,మావీన్ గౌడ్,పీటర్,ఐలాపూర్ ఐలేష్,ఎల్వర్తి



మల్లేష్,మహమ్మద్ హబీబ్,కావలి నగేష్,కావలి శ్రీరాములు,సీఎం మల్లేష్,బైకన్ నవీన్ యాదవ్,బాలయ్య,మోహన్,మహేష్,ఖాజా,శివ తదితరులు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాహాయం అందజేసిన

### కొమురవెల్లి గౌడ సంఘం నూతన కమిటీ సభ్యులు



కొమురవెల్లి మేజర్ న్యూస్ : ఇటీవల్ల అనారోగ్యం చనిపోయిన కొమురవెల్లి మండల కేంద్రానికి చెందిన శివలింగు భూదేవ్వ కుటుంబానికి కొమురవెల్లి గౌడ సంఘం నూతన కమిటీ 42 మంది సభ్యులు 10.000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బత్తిని యాదగిరి గౌడ్,దొడ్ల విష్ణుమూర్తి గౌడ్,అధ్యక్షుడు తాళ్లపల్లి రాజు గౌడ్ ఉపాధ్యక్షులు ముత్యం చిన్న పరుశరాములు గౌడ్ ప్రధాన కార్యదర్శి శివలింగ రమేష్ గౌడ్ కోశాధికారి బత్తిని శివయ్య గౌడ్, యూత్ అధ్యక్షుడు కొయ్యడ నరేష్ గౌడ్, సభ్యులు బత్తిని పెద్ద నరసింహులు గౌడ్ ముత్యం కరుణాకర్ గౌడ్, బత్తిని నర్సింలు గౌడ్ ముత్యం శేఖర్ గౌడ్, ముత్యం స్వామి గౌడ్ మంతపురి చంద్రం గౌడ్ దొడ్ల స్వామి గౌడ్ ముత్యం చిన్న అంజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ డివిజన్ ప్రజా సంకల్ప దీక్ష కరపత్రం ఆవిష్కరణ

మద్దూర్/మేజర్ న్యూస్: చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన సమితి జేఏసీ మద్దూరు మండల కన్వీనర్ రామడుగు బాలరాజు ఆధ్వర్యంలో శుక్రవారం మద్దూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కరపత్రం విడుదల కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామిడీ జీవన్ రెడ్డి హాజరై జేఏసీ నాయకులతో కలిసి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 30న చేర్యాల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో చేపట్టిన రెవెన్యూ డివిజన్ సాధన ప్రజా సంకల్ప దీక్ష కార్యక్రమంలో మండల వివిధ పార్టీల నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మద్దూరు మండల అధ్యక్షులు మేక మల్లేశం, దూల్మిట్ట మండల అధ్యక్షులు కోల సాయిలు, మండల ప్రధాన కార్యదర్శి ఊట్ల శ్రీధర్ రెడ్డి, మద్దూర్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎఫ్ఎం షౌకత్ హలీ, సలాకపూర్ మాజీ ఎంపిటిసి రాజేశ్వర్ రెడ్డి, జేఏసీ కో-



కన్వీనర్ బిజెపి నాయకులు మోకు ఉదయ్ రెడ్డి, పాకాల ఇసాక్, పిడిశెట్టి రాజు, నీరటి కిషోర్, సంజీవులు జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ యు,టి,ఎఫ్ నూతన మండల కమిటీ ఎన్నిక

మద్దూర్/మేజర్ న్యూస్ : టి ఎస్ యుటిఎఫ్ మద్దూర్ మండల నూతన కమిటీని శుక్రవారం జరిగిన మండల మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా జిల్లా ఉపాధ్యక్షులు చిర్ర యాదగిరి, ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి కోడి పల్లి ప్రశాంత్ కుమారులు హాజరయ్యారు. మండల అధ్యక్షులుగా రంగు బాలమల్లు, ఉపాధ్యక్షులు గా ఏ లక్ష్మీ నరసయ్య, బి అనురాధ, ప్రధాన కార్యదర్శిగా కాటం శ్రీనివాస్, కోశాధికారిగా ఎస్ చంద్రయ్య, కార్యదర్శులుగా పి హనుమారెడ్డి, ఎస్ రాజేష్, టి నరసింహులు, జి ఆంజనేయులు, కవిత లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో బి.సత్యనారాయణ, టి నరసింహులు, చంద్రమౌళి, ఉమారాణి, రజిత, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.





## 18 సంవత్సరాలు నిండిన వారు ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

### :పేట తాసిల్దార్ గ్రేసీ భాయ్



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్: పద్ధతి సంవత్సరాలు ఉండిన యువతీ యువకులు తమ యొక్క ఓటు హక్కును నమోదు చేసుకోవాలని పెద్ద శంకరంపేట తాసిల్దార్ గ్రేసీ బాయ్ పేర్కొన్నారు.. శుక్రవారం పెద్ద శంకరంపేట లోని తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో బి ఎల్ ఓ లకు శిక్షణ శిబిరం నిర్వహించారు.. ఈనెల 23.. 24 తేదీలలో రెండు రోజులపాటు ప్రత్యేక కాంపియన్ ఉన్నందున ప్రతి పోలింగ్ బూత్ కేంద్రం వద్ద సంబంధిత బిఎల్ఓ లు అధికారులు అందుబాటులో ఉంటారని 18 సంవత్సరాలు నిండిన వారు తమ ఓటు హక్కు కోసం నమోదు చేసుకోగలరని తెలిపారు.. ఈ కార్యక్రమంలో డిటి శ్రీనివాస్.. ఆయా పోలింగ్ కేంద్రాల బి ఎల్ ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సిఐని మర్యాదపూర్వకంగా కలిసిన

### పాలమూరు నేత ఎల్.రవీందర్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం నూతన సిఐ గా బాధ్యతలు స్వీకరించిన ఎం.రవీందర్ రెడ్డిని మున్సిపల్ కాంగ్రెస్ నాయకుడు పాలమూరు నేత ఎల్.రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సి ఐ రవీందర్ రెడ్డి ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపాలిటీలో శాంతిభద్రతల స్థాపనకు కృషి చేయాలని సిఐని కోరారు. విధి నిర్వహణలో సంపూర్ణ సహకార అందిస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్కాపూర్ ఆదర్శ గ్రామం చాలా అద్భుతంగా ఉందని కితాబిచ్చారు



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలం మల్కాపూర్ గ్రామంలో ఒడిస్సా రాష్ట్రం సుందర్ గడ్ జిల్లా ప్రజా ప్రతినిధులు. తెలంగాణలో నాలుగు రోజుల పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులు పరిశీలించేందుకు సుందర్ ఘడ్ జిల్లాకు చెందిన జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, బ్లాక్ లెవెల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు వచ్చినట్లు టీజీ ఎన్ ఐ ఆర్ డి కోఆర్డినేటర్ అనిల్ కుమార్ తెలిపారు. అందులో భాగంగానే మోడల్ విలేజ్ మల్కాపూర్ లో జరిగిన పలు అభివృద్ధి పనులను ప్రజాప్రతినిధులు నేరుగా పరిశీలించారు. గ్రామంలోని ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రం, ఇంకుడు గుంతలు, అంగన్వాడి కేంద్రాలు, రాక్ గార్డెన్, డంప్ యార్డ్, పలు ప్రభుత్వ భవనాలను పరిశీలించారు. గ్రామ అభివృద్ధి జరిగిన తీరుతనులను స్థానిక ప్రజా ప్రతినిధులను, యువకులను, అధికారులను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు గ్రామ ఎంట్రెన్స్ లో ప్రజా ప్రతినిధులకు బతుకమ్మతో మహిళలు ఘన స్వాగతం పలికారు. వారితో బతుకమ్మ ఆడి కొద్దిసేపు పండగ వాతావరణం సృష్టించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, ఎంపీడీవో శేషాద్రి, తాసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీ ఓ సతీష్, ఐకెపి ఎపిఎం రుక్మిణి, మాజీ సర్పంచ్ మహాదేవి నవీన్, తాజా మాజీ ఉప సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, మాజీ సర్పంచ్ స్వామి, మత్స్య శాఖ చైర్మన్ పాప నరసింహులు, ఈజిఎస్ ఏపీఎం సంతోష్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు,మేకింగ్ మల్కాపూర్ యువత, మహిళలు, పాల్గొన్నారు.

# వరి మొదళ్లను కాల్చకూడదు :మండల వ్యవసాయ అధికారి మల్లేశం



మిరుదొడ్డి,మేజర్ న్యూస్: వరి పంట కోసిన తర్వాత వరి మొదళ్ళను కాల్చరాదని మండల వ్యవసాయ అధికారి మల్లేశం శుక్రవారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. వరి మొదళ్లను కాలుస్తూ రైతులు చాల పెద్ద తప్పిదము చేస్తున్నారని అన్నారు.వరి మోదళ్లను కాలబెట్టడం వలన, భూమిలో ఉండే వివిధ రకాల కోట్లనుకోట్ల సూక్ష్మజీవులు, కాలిపోయినశించబడతాయనీ తెలిపారు. ఈ కోటానుకోట సూక్ష్మజీవులు, భూమిని సారవంతం చేయుటలో తోడ్పడతాయన్నారు. మొక్కలకు అన్ని రకాల పోషక పదార్థాలు అందించడంలో తోడ్పడతాయనీ పేర్కొన్నారు. మొక్కల వ్యర్థాలు మరియు సేంద్రియ పదార్థాలు భూమి లో కుళ్ళుటకు కు తోడ్పడుతాయన్నారు. భూమిలో ఉదజన సూచిక తటస్థంగా ఉంచి అన్ని రకాల పంటలు పండుటకు తోడ్పడతాయన్నారు. భూమిని గుల్లగా మార్చి,నీరు మరియు గాలి పట్టి ఉంచి మొక్కలకు అందిస్తాయనీ అన్నారు. రసాయన ఏరువులు భూమిలో వేసినప్పుడు,, అవి మొక్క తీసుకునే రూపంలో మార్చుటకు ఈ సూక్ష్మజీవులు తోడ్పడతాయన్నారు. నేలలు చౌడు భూములు కాకుండా ఈ సూక్ష్మజీవులు కాపాడుతాయన్నారు. ఈ సూక్ష్మజీవులు పంటపై చీడపీడలు రాకుండా కాపాడతాయన్నారు. ఒకసారి వరి పొలాన్ని కాలబెడితే, వ్యవసాయం పాతిక సంవత్సరాలు వెనుక పోతుందనే విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. వరి మొదల్లు కాల్చుకుంటే చివరకు నేలలు, పంటలు పండించరాకుండా నిస్సారమైపోతాయనీ సూచించారు. తస్మాత్ జాగ్రత్త .ఇలా వరి కొయ్యలు కాల్చకుండా ఎకరాకి 50 కిలోల( ఎస్ ఎస్ పి)సింగిల్ సూపర్ ఫాస్పెట్ చల్లి వరి కొయ్యలను కుళ్ళింప చేయడం ద్వారా సేంద్రియ ఎరువుగా మారుతుందన్నారు. ఇంత మంచి చేసే సూక్ష్మజీవులను, కాలబెట్టుకొని చంపవద్దని వాటిని సాదుకోవాలనీ అన్నారు.

# రోడ్డు విస్తరణ పనుల కు 15 కోట్ల నిధులు మంజూరు



ABSTRACT

TRANSPORT, ROADS & BUILDINGS (R.B) DEPARTMENT

Dated:09-11-2024
Read the following:

ORDER:

కొండాపూర్ మేజర్ న్యూస్: మండల పరిధిలోని మల్లేపల్లి వయా తేరే పోల్ దాస్ పూర్ వరకు 7 కిలోమీటర్ల వరకు డబుల్ లేన్ రోడ్డు విస్తరణ పనులకు ఆర్ అండ్ బి శాఖ నుండి 15 కోట్ల నిధులు మంజూరయ్యాయి ఆర్ అండ్ బి అధికారులు మల్లేపల్లి నుండి గోపులారం తెర్పోల్ హరిదాస్ పూర్ వరకు సర్వే నిర్వహిస్తున్నారు త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని అధికారులు తెలిపారుద.

# కేంద్ర బీజేపీ ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

## నవంబర్ 26న జిల్లా, మండల కేంద్రాలలో నిరసనలు జయప్రదం చేయండి: సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎ. మల్లేశం.

నర్సాపూర్ సూర్యా మేజర్ న్యూస్ : కేంద్రంలో మూడవసారి అధికారానికి వచ్చిన బీజేపీ సంకీర్ణ ప్రభుత్వం కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మల్లేశం అన్నారు. నర్సాపూర్ లో ఏర్పాటు చేసిన సీఐటీయూ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కార్పొరేట్ల ప్రయోజనం కోసం దేశ సంపద పూర్తిగా తాకట్టు పెడుతున్నారని మండిపడారు. జాతీయ సహజ వనరుల, ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా స్వదేశీ, విదేశీ కార్పొరేట్లకు తెగణామ్ముకొంటుందన్నారు. డీజిల్, పెట్రోల్, వంట గ్యాస్, ఇతర నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి ప్రజల నడ్డివిరుస్తుందని అన్నారు. పార్లమెంట్లో మూడు రైతంగ వ్యతిరేక చట్టాలను నిరంకుషంగా అమోదించినప్పటికి రైతంగ, కార్మిక, వ్యవసాయ కార్మికుల సమరశీల సుధీర్ఘ ఉద్యమాలతో ఆ చట్టాలను కేంద్ర ప్రభుత్వం ఉపశమహరించుకున్నదని గుర్తుచేసారు. అయినా 2016లో నరేంద్రమోడీ పార్లమెంట్ లో ఇచ్చిన కనీస మద్దతు ధర హామీ నేటికీ అమలు కాలేదాన్నారు. కార్మికులు అనేక ఉద్యమాలు చేసి సాధించి తెచ్చుకున్న కార్మిక చట్టాలను రద్దు చేయాలనీ ప్రభుత్వం కుట్ర పనుతుందన్నారు. దేశ వ్యాప్తంగా కార్మికులందరికి కనీస వేతనాలు 26000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజా, కార్మిక, వ్యవసాయ కార్మికుల కోసం



నిర్వహించే దేశ వ్యాప్తంగా నిరసనలలో పెద్ద ఎత్తున్న పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు, జిల్లా నాయకులు అన్నపూర్ణ, నాయకులు రమేష్, అశోక్, మాధవి, రాజేందర్, వసంత, రుబ్లీ, పుష్ప, నాగరాణి, శూఖుర్ తదితరులు పాల్గొన్నారు.

# అసైన్మెంట్ భూములు అన్యాక్రాంతం



కొండాపూర్ మేజర్ న్యూస్:అసైన్మెంట్ భూములు అమ్మడం కొనడం చట్టరీత్యా నేరం అయినప్పటికీ కొండాపూర్ మండల పరిధిలోని మన్సాన్పల్లి రెవెన్యూ గ్రామ శివారులో 189 190 సర్వే నంబర్లలో అసైన్మెంట్ భూమి నీ కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఏదేచ్ఛగా ఆక్రమించుకొని వెంచర్లోకి వెళ్లేందుకు రోడ్లు వేసుకుంటున్నారు ఇదే కాకుండా ఫామ్ హౌస్ లు ఏర్పాటు చేసుకుంటున్నారు పక్కనే పట్టా భూములను కొనుక్కొని వాటి పక్కన ప్రభుత్వ అసైన్మెంట్ భూములు ఉన్న వాటిని ఆక్రమించుకొని రోడ్లు వే వేసుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారం కొనసాగిస్తున్నారు ప్రభుత్వం ప్రభుత్వ భూమిని ఆ గ్రామ పరిధిలోని నిరుపేదలకు వ్యవసాయం చేసుకోవడానికి అసైన్ చేస్తే ఆయా రైతులకు రియల్ ఎస్టేట్ వ్యాపారులు నయానో భయానో ము ట్ట జెప్పి వాటిని ఆక్రమించుకొని యదేచ్ఛగా వ్యాపార లావాదేవీలు కొనసాగిస్తున్నారు అసైన్మెంట్ ములను ఆక్రమించుకుంటున్నారని సంబంధిత శాఖల అధికారులకు విన్నవించిన ఏమాత్రం చలనం లేదు ఉన్నత అధికారు వాటిని పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకొని అసైన్మెంట్ ప్రభుత్వ భూములను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# కుల వృత్తుల అభివృద్ధికి చేప పిల్లల పంపిణీ :ఎ డి నర్సింగ్ రావు



కొండాపూర్ మేజర్ న్యూస్: కులవృత్తుల అభివృద్ధి కోసం ప్రభుత్వం మత్స్యకారుల జీవనోపాధి స్థానికంగా ఉపయోగపడేందుకు ప్రభుత్వం నుండి మల్కాపూర్ పెద్ద చెరువులో పదివేల చేప పిల్లలను వదలడం జరిగిందన్నారు ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ ప్రభుత్వం కుల వృత్తుల కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు చెరువులో నాణ్యమైన చేప పిల్లలను వదలడం వల్ల అవి అభివృద్ధి చెంది స్థానికులకు కులవృత్తుల వారికి ఉపాధి కలుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ గ్రామ కార్యదర్శి మన్మోహన్ ఫిషరీష్ డైరెక్టర్ రమేష్ సంఘ నాయకులు గ్రామస్తులు అధికారులు పాల్గొన్నారు.

**ప్రోటోకాల్ పాటించని అధికారులు**

ప్రజాప్రతినిధుల పదవీకాలం ముగియడంతో ప్రత్యేక పాలన కొనసాగుతుంది మండలంలో ఎక్కడ అభివృద్ధి కార్యక్రమాలు జరిగినా తాజా మాజీ ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు ఇవి ఏమి తమకు తెలియనట్లు అధికారులు అభివృద్ధి కార్యక్రమా లకు తాజా మాజీ ప్రజా ప్రతినిధులను ఆహ్వానిస్తున్నారు కార్యక్రమాల్లో టిఆర్ఎస్ నాయకులే పాల్గొని శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహిస్తున్నారు ప్రోటోకాల్ ప్రకారం అధికారిక కార్యక్రమాల్లో పార్టీల నాయకుల ద్వారా ప్రారంభోత్సవాలు చేయించడం అధికారాల నిర్లక్ష్యానికి నిదర్శనం అభివృద్ధి కార్యక్రమాలు అధికార పార్టీ నాయకులు ఎక్కడ కనిపించకపోవడం కోసమెరుపు

# సి.ఐ'ని సన్మానించిన కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ నూతన సి.ఐ'గా బాధ్యతలు చేపట్టిన రవీందర్ రెడ్డి'ని మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సి.ఐ'ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పారిశ్రామిక వార్డులో శాంతిభద్రతల స్థాపనకు తమ వంతు సహకారాన్ని అందిస్తామని తెలిపారు. అనంతరం బదిలీపై ఐజిపి కార్యాలయానికి వెళ్లిన సి.ఐ ఏ.గంగాధర్ మున్సిపాలిటీ పరిధిలో శాంతి భద్రతల స్థాపనకు చేసిన కృషిని అభినందించారు. బాధ్యతగా విధులు నిర్వహించడమే కాకుండా మానవీయ కోణంలో స్పందించి అండగా నిలబడ్డారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో పాటు, బాధితుల పక్షాన నిలబడిన అధికారిగా పేరు తెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోపాలమ్మ, ఐఎన్టియుసి జిల్లా ఉపాధ్యక్షులు పి.లక్ష్మా రెడ్డి, రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, స్థానిక నాయకులు రమణయ్య, పరుశురాం, చక్రపాణి, పాండు, లక్కన్, శేఖర్, యువజన నాయకులు ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు :బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:పారిశ్రామిక వాడలోని పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం బొల్లారం పాత మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సిపీయం జిల్లా కార్యదర్శి రాజయ్య, జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ కె.సతీష్ కుమార్, సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మమత ఆసుపత్రి వైద్య సిబ్బంది చంద్రారెడ్డి'కి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం కౌన్సిలర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ... పారిశ్రామిక వాడలో నివసించే పేద ప్రజల ఆరోగ్యాలకు పెద్దపీట వేస్తూ మమత ఆసుపత్రి వైద్య సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. వైద్య శిబిరం ద్వారా పేదలకు కార్పొరేట్ సేవలు పొందవచ్చు అన్నారు. రోగులు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నిర్వాహకులు నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోపాలమ్మ, రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, స్థానిక నాయకులు రమణయ్య, పరుశురాం, చక్రపాణి, లక్కన్, ఉద్యనంద్, శేఖర్, తీవారీ, మమత ఆసుపత్రి వైద్య సిబ్బంది, మహిళలు, రోగులు పాల్గొన్నారు.

# ఈనెల 23, 24 తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు క్యాంపెనింగ్

**- అన్ని పోలింగ్ కేంద్రాలలో ఓటరు నమోదు - జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండే వారందరూ దరఖాస్తు చేసుకోవాలి : జిల్లా ఎన్నికల అధికారి / కలెక్టర్ క్రాంతి వల్లూరు.**



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....ఎస్ ఎస్ ఆర్ -2025 ఓటరు నమోదు ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా రెండవసారి ఈనెల 23, 24 తేదీలలో (శనివారం, ఆదివారం) ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం చేపట్టినట్లు జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ క్రాంతి వల్లూరు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 9,10 తేదీలలో ప్రత్యేక ఓటరు కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, తిరిగి రెండవ సారి శని, ఆదివారాలు (తేదీ: 23.11.2024,24.11.2024) జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ఆయా పోలింగ్ కేంద్రాల బూత్ స్థాయి ఎన్నికల సిబ్బంది ఓటర్ నమోదు దరఖాస్తుల స్వీకరించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. 1జనవరి 2025 నాటికి 18 సంవత్సరాలు నిండు యువతీ యువకులు ఓటరు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. నూతన ఓటరు నమోదు (ఫారం 6) తోపాటు తప్పుల సవరణ, అడ్రస్ మార్పు(ఫారం 8), చనిపోయిన వారి పేర్లు జాబితా నుండి తొలగింపు కోసం (ఫారం 7) దరఖాస్తులు సైతం ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమంలో దరఖాస్తుల స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# క్రీడలు మనో ధైర్యాన్ని, మానసిక ఉల్లాసాన్ని కల్గిస్తాయి

## జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: ప్రతి ఏటా డిసెంబర్ మూడో తారీకున అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించే క్రమంలో భాగంగా శుక్రవారం రోజున మహిళ శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జిల్లాస్థాయి దివ్యాంగుల క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడా కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ క్రీడలు మనోధైర్యాన్ని మరియు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని చెప్తూ స్వయంగా దివ్యాంగులతో క్యారమ్స్ ,చెస్ మరియు షార్ట్ పుట్ వేసి దివ్యాంగులను ప్రోత్సాహపరిచారు, అదేవిధంగా ఈ క్రీడల్లో గెలుపొందిన వారు రాష్ట్రస్థాయిలో జరగబోయే రాష్ట్రస్థాయి క్రీడల పోటీలో పాల్గొని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని శారద మాట్లాడుతూ దివ్యాంగులను ప్రోత్సహించడంలో భాగంగా ప్రతి ఏటా జిల్లా స్థాయిలో క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. కేటగిరి వైజ్ సీనియర్స్ జూనియర్స్ విజేతలు ఎంపిక చేసి జిల్లా స్థాయిలో నిర్వహించబోయే అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం రోజు విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ ఇన్చార్జి జయదేవ్, సెవెంత్ వార్డు కౌన్సిలర్ ముత్యాల శ్రీదేవి బుచ్చి రెడ్డి, సెక్టోరియల్ ఆఫీసర్ రంగనాథ్, సౌందర్య పిడి మరియు ఎస్టీఎఫ్బి సెక్రెటరీ గారు పిఈటీలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు దివ్యాంగులు అభయ జ్యోతి సచిన్ సంస్థ మరియు మనో చైతన్య స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు పాల్గొనడం జరిగింది.

# వార్షిక తనిఖీల్లో వన్ టౌన్ ను సందర్శించిన సిద్దిపేట ఏసిపి మధు




సిద్దిపేట:మేజర్ న్యూస్:న్యాయం కోసం వచ్చే బాధితులకు న్యాయం చేసే విధంగా వ్యవహరించాలని ఏసిపి మధు అన్నారు.వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు సిద్దిపేట ఏసిపి మధు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు,వివిధ నేరాలలో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించారు.పోలీస్ సిబ్బందికి విధినిర్వహణకు సంబంధించిన సమస్యలైమైనా ఉన్నాయా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.రిసెప్షన్ వర్టికల్లో పిటీషన్ మేనేజ్మెంట్ ను డాటా ఎంట్రీ ఎలా చేస్తున్నారని అడిగి తెలుసుకుని ఆన్లైన్లో పరిశీలించారు.అనంతరం సిద్దిపేట ఏసిపి మధు మాట్లాడుతూ అంకిత భావంతో విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. నమోదవుతున్న కేసుల గురించి,కేసుల పురోగతి పనితీరును పరిశీలించారు.దొంగతనాల నివారణ గురించి పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ సిబ్బంది తరచుగా కేడీలు,డీసీలు,అనుమానితులపై నిఘా ఉంచాలన్నారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజిబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని సూచించారు.ప్రతిరోజు ఎన్ఫోర్స్మెంట్ విధులు నిర్వహించాలని ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగు పరచుకొని నిఘా ఉంచాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో ఉన్న రికార్డ్స్ ను ఫైల్స్ ను పరిశీలించారు.సాధ్యమైనంత త్వరగా కేసులు డిస్పోజల్ చేయాలని సూచించారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాడాలని ఓపికగా వారి బాధలు విని సమస్యలు పరిష్కరించాలని సూచించారు. పని చేసే ప్రదేశంలో చుట్టూ పరిసర ప్రాంతాలు ఎప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సిబ్బందికి సూచించారు.వివిధ కారణాలతో సీజ్ చేసిన వాహనాలను చట్ట ప్రకారం సంబంధిత బాధితులకు అప్పగించాలని తెలిపారు. కేటాయించిన విపిఓలు వారంలో మూడు నాలుగు సార్లు వార్డులను గ్రామాలను తప్పకుండా సందర్శించి ప్రజలతో సత్సంబంధాలు మెరుగుపరుచుకోవాలని సూచించారు.సిద్దిపేట పట్టణం కాబట్టి ప్రతి ఒక్కరూ యూనిఫాంలో విధులు నిర్వహించాలని తెలిపారు. రైతు బజార్ ఓల్డ్ బస్టాండ్ తదితర ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలన్నారు.డయల్ 100 కాల్ రాగానే వెంటనే స్పందించి సాధ్యమైనంత త్వరగా సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యలు పరిష్కరించాలని సూచించారు.కేడీలు,డీసీలు,సస్పెక్ట్ లు రౌడీలపై మరింత నిఘా ఉంచాలని తెలిపారు.అధికారులు సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహించొద్దని ఎన్ఫోర్స్మెంట్ వర్క్ ప్రతిరోజు నిర్వహించాలన్నారు.ముందస్తు సమాచారాన్ని సేకరించాలని,సైబర్ నేరాలు తదితర అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.ఇసుక,పిడిఎస్ రైస్, గంజాయి ఇతర మత్తు పదార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ వాసుదేవరావు,ఎస్ఐలు కనకయ్య,కొమురయ్య,వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల అభివృద్ధి కోసం స్థల పరిశీలన

## అడిషనల్ కలెక్టర్ మాధురి ,ఆర్డిఓ రవీందర్ రెడ్డి



కొండాపూర్ మేజర్ న్యూస్:- మండల పరిధిలోని తొగర్ పల్లి అలియాబాద్ రెవిన్యూ గ్రామాల 418 సర్వేనెంబర్ లో పారిశ్రామిక అభివృద్ధి కోసం కావలసిన స్థలాన్ని శుక్రవారం అడిషనల్ కలెక్టర్ మాధురి ఆర్డిఓ రవీందర్ రెడ్డిలు పరిశీలించారు ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కోసం కావలసిన భూమిని సేకరించేందుకు సర్వే పనులను పరిశీలించారు అనంతరం రెవెన్యూ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు ప్రజల నుంచి స్వీకరించే దరఖాస్తులను ప్రజావాణి ద్వారా వచ్చే దరఖాస్తులను పరిశీలించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఉప తాసిల్దార్ మర్రి ప్రదీప్ సర్వేయర్లు రాజు సిద్దులు ఆర్ఐ మహాదేవ్ ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి పాల్గొన్నారు.

# సౌకర్యాల ఏర్పాటుకు కృషి చేస్తాను

## జిల్లా కలెక్టర్ ఏం.మను చౌదరి



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్ర%శీ%లోని ఉస్మానియా యూనివర్సిటీ పీజీ కాలేజీలో అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలను అనుకొని ఉన్న ఉస్మానియా యూనివర్సిటీ అనుబంధ పిజి కాలేజ్ ను సందర్శించారు. ఈ సందర్భంగా కాలేజీలోని ఎంసీఏ, ఎంసీజే గ్రూపుల కంప్యూటర్ ల్యాబ్ లను పరిశీలించారు. లేడీస్ హాస్టల్ మరియు మెన్స్ హాస్టలను పరిశీలించారు. ఎంసీఏ మరియు ఎంసిజే తరగతులకు అవసరమైన కంప్యూటర్లను సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటానని అన్నారు. హాస్టల్లో మెస్ రన్ చేయడానికి అవసరమైన వంట పాత్రలు ప్లేట్లు గ్లాసులు సమకూరుస్తానని స్టూడెంట్స్ మేనేజ్మెంట్ తో మెస్ లో భోజన సౌకర్యం కోసం ఏర్పాటు కోసం పరిశీలించి చర్యలు చేపట్టాలని కళాశాల ప్రిన్సిపల్ రవినాథ్ ను ఆదేశించారు. కలెక్టర్ వెంట డిఆర్డిఓ జయదేవ్ ఆర్యా ఉన్నారు.

# ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు

## బాధితుని కుటుబానికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేసిన : కౌన్సిలర్ గోనేపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి



దుబ్బాక (ఆర్ సి) దుబ్బాక మేజర్ న్యూస్:దుబ్బాక మున్సిపల్ పరిధిలోని చెల్లపూర్ రెండవ వార్డ్ పరిధిలోని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మెరకు ఉదయం రెండవ వార్డ్ కౌన్సిలర్ గొనేపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి రెండవ వార్డ్ కు చెందిన బాధితుడు పొన్నబోయిన శ్రీనివాస్ కు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేశారు కౌన్సిలర్ గోనేపల్లి దేవ లక్ష్మీ మాట్లాడుతూ పేదలకు సిఎం రిలీఫ్ ఫండ్ పథకం చాలాఉపయోగకరంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో బి ఆర్.యస్ నాయకులు ఒగ్గ రాములు తదిరులు ఉన్నారు.

# వాలీబాల్ అకాడమీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్ ఏం.మను చౌదరి



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలోని క్రీడా ప్రాంగణంలో వాలీబాల్ అకాడమీ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారిని ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సిద్దిపేట పట్టణంలోని జిల్లా క్రీడా ప్రాంగణంలో వాలీబాల్ అకాడమీ ఏర్పాటుకు వసతులను పరిశీలించారు. జిల్లాలో 20 మంది బాలురు మరియు 20 మంది బాలికలతో వాలీబాల్ స్పోర్ట్స్ అకాడమీ మంజూరు కాగా 20 మంది బాలికలు మరియు 20 మంది బాలురకు వేర-వేరుగా హాస్టల్స్ తో కూడిన భోజనం, వసతి ఏర్పాటు చేసి వాలీబాల్ లో ప్రత్యేక కోచ్ ద్వారా శిక్షణ ఇప్పించడం జరుగుతుంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాల,బాలికలకు ప్రత్యేక భోజన, వసతి ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే అందుబాటులో ఉన్న భవనాలలో టాయిలెట్స్ మరమ్మత్తులు చేయించి, అవసరమైన బెడ్స్, త్రాగునీరు, లైటింగ్ తదితర అన్ని రకాల వసతులను ఏర్పాటు చేసి నాణ్యమైన శిక్షణ ఇచ్చి జాతీయ క్రీడాకారులుగా తీసిద్దేలా ప్రణాళికలు వేయాలని జిల్లా ఇంచార్జ్ స్పోర్ట్స్ అధికారి జయదేవ్ ఆర్యాను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షటిల్ బ్యాట్మెంటన్ ఇండోర్ స్టేడియం, ఫుట్బాల్ స్టేడియం, బాస్కెట్బాల్ కోర్ట్, స్విమ్మింగ్ పూల్ లను పరిశీలించి వివిధ క్రీడలకు సంబంధించిన సౌకర్యాలు చాలా బాగా ఉన్నాయని క్రీడాకారులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కాసేపు క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడారు.

# సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ పారదర్శకంగా నిర్వహించాలి

- జిల్లాలో సామాజిక, ఆర్థిక, విద్య రాజకీయ, కుల సర్వే 91.31% పూర్తి
- 2,04,624 కుటుంబాలకు సర్వే చేయడం జరిగింది.
- కలెక్టరేట్ కార్యాలయం నుండి సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ పై
- సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించిన

**: కలెక్టర్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...శుక్రవారం సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ నిర్వహణపై సంబంధిత కంప్యూటర్ ఆపరేటర్స్, మండల అభివృద్ధి అధికారులు, మండల ప్రత్యేక అధికారులతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ ద్వారా తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సామాజిక ఆర్థిక రాజకీయ విద్య కుటుంబ సర్వే అత్యంత పారదర్శకంగా నిర్వహించామని, తుది దశకు చేరుకుందని డేటా ఎంట్రీ నిర్వహణలో సంబంధిత కంప్యూటర్ ఆపరేటర్లకు శిక్షణ నిర్వహించడం జరిగిందని, చెప్పారు. డేటా ఎంట్రీ నిర్వహించేటప్పుడు కోడింగ్ విధానం పరిశీలించుకోవాలని, ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలన్నారు. ఇప్పటివరకు 91.31% సర్వే పూర్తయిందని తెలిపారు. డేటా ఎంట్రీ పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదించాల్సిన అవసరం ఉందని అన్నారు. మండల అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్, ఎంపీ ఓస్ పటిష్ట ప్రణాళికల ద్వారా డేటా ఎంట్రీ నిర్వహణకు సహకరించాలన్నారు. ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ డేటా ఎంట్రీ నిర్వహణకు గాను 369 కంప్యూటర్ ఆపరేటర్లను నియమించుకొని త్వరితగతిన నమోదు ప్రక్రియ పూర్తి చేస్తామని చెప్పారు. ఈ టెలికాన్ఫరెన్స్లో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి శాస్త్రీయ వైఖరిని పెంపొందించే విధంగా గ్రౌండ్ బేస్ లెర్నింగ్ : జిల్లా కలెక్టర్ రాహుల్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...ప్రతి విద్యార్థికి శాస్త్రీయ వైఖరిని పెంపొందించే విధంగా గ్రౌండ్ బేస్ లెర్నింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో గ్రౌండ్ బేస్ లెర్నింగ్ కార్యక్రమం పై సంబంధిత ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథంతో ముందుకు పోవాలని, గ్రౌండ్ బేస్ లెర్నింగ్ విద్య పునాది గట్టిగా ఉంటే ముందు స్థాయి తరగతులలో ఉద్యోగార్ధనలో సమర్ధరాలుగా వారి ఎంచుకున్న రంగంలో నిష్ణాతులవుతారన్నారు. ప్రతి టీచరు క్రియేటివ్ గా ఆలోచించి పిల్లలకు వివిధ సబ్జెక్టులలో నాణ్యమైన గుణాత్మక విద్యను అందించాలన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దే దృఢ సంకల్పంతో ప్రతి ఉపాధ్యాయుడు అంకుటిత దీక్షతో పనిచేయాలని చెప్పారు. ఇందుకోసం గ్రౌండ్ బేస్ లెర్నింగ్ కార్యక్రమం ముందుకు తీసుకు వచ్చామని ఈరోజు ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాల స్థాయిలో పాఠ్యాంశం యొక్క సారాంశం ను అర్థమయ్యే రీతిలో బట్టి యుజన్లో కాకుండా శాస్త్రవేత్తలు కనుగొన్న సూత్రాలను ఉద్దేశించి గ్రౌండ్ లెవెల్ లో వారితో చేయించాలన్నారు. తద్వారా విద్యార్థినీ విద్యార్థులు అర్థం చేసుకుని రాబోవు రోజుల్లో శాస్త్రీయ దృక్పథం కలిగిన , విజ్ఞానం విద్యార్థులుగా తయారవుతారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు మార్కులతోనే సరిపెట్టుకోకుండా నైపుణ్యాలతో కలిగిన విద్యను అందించాలని చెప్పారు గ్రౌండ్ బేస్ లెర్నింగ్ కార్యక్రమాన్ని 20 అంశాలతో రూపొందించామని చెప్పారు. అనేక అంశాలు విద్యార్థి భవిష్యత్తును నిర్ణయిస్తాయి. ఇది విద్య, పుస్తకాలు మరియు పాఠ్యాంశాల గురించి మాత్రమే కాదు. కానీ, విద్య యొక్క వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడంలో అనేక అంశాలు పరిగణలోకి వస్తాయని చెప్పారు. సైద్ధాంతిక మరియు పాఠ్యాంశాల ఆధారిత విద్య కాకుండా, అనేక అంశాలు విద్యార్థి యొక్క మొత్తం వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేయడంలో సహాయపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఎంఈఓ సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి క్రికెట్ ఇండియా బికి సెలెక్ట్ అయి చాలెంజర్ ట్రోఫీ టీం 24 ఇండియా బీ టీంలో ఆడుతున్న గజ్వేల్ బిడ్డా ప్రశాంత్ సెలెక్ట్ అయిన సందర్భంగా ఈరోజు గజ్వేల్ లోని క్యాంపు కార్యాలయంలో శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపిన గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి గారు ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ప్రశాంత్ కి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు మరింత క్రికెట్లో రాణించి జాతీయస్థాయి అంతర్జాతీయ స్థాయిలో ఆడి గజ్వేల్ కి మంచి పేరును జాతీయ స్థాయిలో తేవాలని ఆకాంక్షించారు కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ జకీయొద్దీన్ గజ్వేల్ మండల పార్టీ అధ్యక్షుడు



బెండ మధు, గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, కౌన్సిలర్లు ఉప్పల మే, తలకొక్కుల దుర్గాప్రసాద్, గంగిశెట్టి రవీందర్, శ్యామల మల్లేశం, సర్పంచులు దయాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు నర్సింగరావు ,మాజీ ఆఫ్షన్ ఖాసిం, అజీజ్ నాయకులు ఉమర్ అహ్మద్, తదితరులున్నారు.

## జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన 2024-25




సంగారెడ్డి మేజర్ న్యూస్...పాఠశాల విద్యాశాఖ సంగారెడ్డి ఆధ్వర్యంలో మూడు రోజుల జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన మరియు జిల్లా స్థాయి ఇన్స్పైర్ అవార్డుల ప్రదర్శన లో భాగంగా రెండవ రోజు ఉత్సాహవంతంగా కొనసాగింది ఈ సంవత్సరం విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో 706 ప్రదర్శనలు పాల్పుల్చుకుంటున్నాయి ఇదే కాకుండా ఇన్స్పైర్ కు సంబంధించి 89 ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరిగింది శుక్రవారం నాడు సుమారు 30 పాఠశాలల నుండి 1326 మంది బాలురు మరియు 1432 మంది బాలికలు మొత్తంగా 2758 మంది విద్యార్థిని విద్యార్థులు శుక్రవారం నాడు జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను తిలకించడానికి రావడం జరిగింది ఈ సందర్భంగా జూరీ కమిటీ మెంబర్స్ గా వ్యవహరించినటువంటి సభ్యులందరికీ కూడా సన్మానం చేయడం జరిగినది అదేవిధంగా ఈ మూడు రోజుల విద్యా వైజ్ఞానిక ప్రదర్శన రేపు మధ్యాహ్నం రెండు గంటలకు ముగింపు కార్యక్రమం ఉంటుందని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి యస్ .వెంకటేశ్వర్లు తో పాటు, సంగారెడ్డి మహిళా డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. అరుణ బాయి , నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ సభ్యుడు సుబ్రతో ,జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి,నోడల్ అధికారి లింభాజీ ,సంగారెడ్డి మండల విద్యాధికారి విద్యాసాగర్ ,కోహిర్ మండల విద్యాధికారి మరియు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్ జాకీర్ హుస్సేన్ , కో కన్వీనర్ భాస్కర్ , స్థానిక సెయింట్ ఆంథోని విద్యాసంస్థల కరస్పాండెంట్ సాల్మోహన్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

## మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బిఆర్ఎస్ నేత అరెస్ట్

**డాక్యుమెంట్ లపై అధికారుల దొంగ సంతకాలు ఫోర్జరీ, చీటింగ్ కేసు నమోదు**

**రిమాండ్ చేసిన జోగిపేట పోలీసులు**




అందోల్ మేజర్ న్యూస్ : మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, బిఆర్ఎస్ నేత డిబి నాగభూషణం అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు జోగిపేట ఎస్ ఐ పాండుగౌడ్ తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. జోగిపేటలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డిబి నాగభూషణం జోగిపేటలోని 217 సర్వే నంబర్ లో ఇనాం భూమిని శ్రీకాంత్ అనే ఫ్రొఫెసర్ గజిస్టెడ్ సంతకం ఫోర్జరీ చేసి, 2.11 గుంటల భూమికి తప్పుడు ధ్రువ పత్రాలు సృష్టించాడని తెలిపారు. ఈ మేరకు ఉప తహసిల్దార్ పై ఒత్తిడి తీసుకువచ్చి, తాను ఇచ్చిన డాక్యుమెంట్ను పూర్తిచేయాలని లేనియెడల మీ సంగతి చూస్తా అంటూ బెదిరించారు. ఈ మేరకు ఆందోల్ డిప్యూటీ తహశీల్దార్ మధుకర్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేసారు. దీంతో తాము విచారణ జరిపి అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించినట్లు జోగిపేట ఎస్ఐ పాండు తెలిపారు.

## నూతన భవన ప్రారంభోత్సవానికి పులిమామిడి రాజుకు ఆహ్వానం

**- ఆహ్వానించిన ముదిరాజ్ సంఘం నాయకులు**



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి మండలం, ఇస్మాల్ ఖాన్ పేట గ్రామం నందు నూతనంగా నిర్మించిన ముదిరాజ్ సంఘం కందిగాని పాండీ 1 యొక్క నూతన భవన ప్రవేశము, సత్యనారాయణ స్వామివ్రతము మరియు ఇతర పూజా కార్యక్రమాలు నిర్వహించుటకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజును ఆహ్వానించారు. సోమవారం రోజున ఉదయం ఈ కార్యక్రమం నిర్వహించబడును కావున ముదిరాజ్ బంధువులందరూ సూచించిన సమయానికి తప్పక విచ్చేసి ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వడిగపల్లి నాగరాజు, వడియపల్లి జనార్ధన్, వడియపల్లి ప్రభు, నీరుడి వెంకటేష్, యాదయ్య, సత్యనారాయణ, వడ్ల పుష్పమ్మ, శ్రీనివాస్ తదితరులు వారు పాల్గొన్నారు.

# విప్లవ అమరవీరుల ఆశయాల సాధనకు ఉద్యమిద్దాం

## సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లెపల్లి ప్రభాకర్ పిలుపు.



సంగారెడ్డి మేజర్ న్యూస్...భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి చిట్టిబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమం. దోపిడీ, పీడన, అణిచివేతకు వ్యతిరేకంగా పోరాడి అసువులు బాసిన అమరవీరుల ఆశయాల సాధనలో సంఘిటితంగా ఉద్యమించాలని సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లెపల్లి ప్రభాకర్ పిలుపునిచ్చారు. నవంబర్-21, 2024, గురువారం రోజు, సంగారెడ్డి లోని, బైపాస్ రోడ్డులో భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎన్. చిట్టిబాబు అధ్యక్షతన అమరవీరుల సంస్మరణ సభ జరిగింది. కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి 40 వ వర్ధంతిని పురస్కరించుకుని నవంబర్ 1 నుండి 30 వరకు రాష్ట్ర వ్యాప్తంగా అమరవీరుల సంస్మరణ సభలు, సమావేశాలు నిర్వహించండని పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో బాగంగా జరిగిన కార్యక్రమానికి మల్లెపల్లి ప్రభాకర్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. భూమి, భుక్తి, పీడిత ప్రజల విముక్తికై వేలాదిమంది తమ ప్రాణాలను విప్లవోద్యమానికి దారబోశారని గుర్తుచేశారు. లగచర్ల ఫార్మా కంపెనీలకు వ్యతిరేకంగా పోరాడుతున్న భూ భాదితుల ప్రజానీకంకు సంఘీభావంగా నిజనిర్ధారణకు వెళ్ళిన ప్రజాసంఘాల నేతలను బుధవారం రోజు అక్రమ అరెస్టులకు గురిచేయడాన్ని తీవ్రంగా ఖండించారు. మూసి నిర్వాసితులకు ప్రత్యన్మాయం చూపకుండా హైడ్రా పేరుతో తెలంగాణ ప్రభుత్వం ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్నదని మండిపడ్డారు. బస్తర్ ప్రాంతంలో కేంద్ర, రాష్ట్ర పోలీసు, మిలటరీ బలగాలు సామూహికంగా ఆదివాసి గిరిజన ప్రజలపై హత్యలు, అత్యాచారాలు, భూటకపు ఎన్ కౌంటర్లు నిత్యకృత్యం అయ్యాయని ఆరోపించారు. అమెరికా సామ్రాజ్యవాదం దాని మిత్ర దేశాలు దేశాలమద్య యుద్దాలను, అంతర్యుద్దాలను సృష్టించి, ప్రపంచ ప్రజల మాన ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయని అన్నారు. ఇలాంటి క్రమంలో బడాభూర్జువ, భూస్వామ్య, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా దేశంలో బలమైన ప్రజాఉద్యమాలు, వర్గపోరాటాలు నిర్మించాల్సిన అవసరాన్ని వివరిస్తూ, సమసమాజ స్థాపనలో ముందుండి పోరాడాలని కోరారు. సభ ప్రారంభానికి ముందు రెండు నిమిషాలు అమరవీరులకు సంతాప సూచికంగా మౌనం పాటించి, ఘనమైన విప్లవ నివాళులు అర్పించారు. ఇఫ్టూ(శ్రామిక స్పందన) జాతీయ కార్యదర్శి షేక్ షావలి, ఐపిఓడబ్ల్యూ జాతీయ కన్వీనర్ సంపంగి పద్మ, ఇఫ్టూ బిడిగే వెంకటేష్, ఐపిఓడబ్ల్యూ సంతోష, రాంసింగ్ తధితురులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# ప్రయాణికుల సురక్షిత,భద్రత కోసం అభయ యాప్

సూర్య మేజర్ న్యూస్ కొౌమురవెల్లి: సిద్దిపేట జిల్లా కొౌమురవెల్లి కేంద్రంలో గల పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న 79 ఆటోలకి అభయ అప్ అనుసంధానం చేసే కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐ శ్రీనివాస్ ఎస్ ఎస్ఐ రాజు మరియు కొౌమురవెల్లి ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ మరియు ఎస్ఐ రాజు మాట్లాడుతూ ప్రయాణికుల సురక్షిత, భద్రత కోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కొమరవెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆటో రిక్షాల సర్వీసెస్ వాహన యాజమాన్యం నుండి అవసరమైన డాక్యుమెంట్లు,సమాచారం సేకరించి డిజిటలైజ్ చేసిన తర్వాత క్రోడీకరించిన సమాచారంను "అభయ యాప్" మై టాక్సీ సేఫ్ అప్ క్యూ ఆర్ కోడ్ రూపంలో తీసుకువచ్చి ఈరోజు ఈరోజు అటోలకు అనుసంధానం చేయడం జరిగింది అనునిత్యం వివిధ ప్రాంతాల నుండి వేలాది మంది ప్రయాణికులు కొమరవెల్లి మండల కేంద్రం మరియు మల్లికార్జున స్వామి దర్శనానికి వస్తారని వారి రక్షణ దృష్ట్యా ఈరోజు 79 ఆటో అభయ యాప్ స్టిక్కరింగ్ చేయడం జరిగిందన్నారు. మిగతా ఆటోలకు త్వరలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఇల్లాలో ఉన్న ప్రతి ఆటోకు అభయ క్యూఆర్ కోడ్ తప్పకుండా అతికించాలని సూచించారు. "అభయ యాప్" "%వీఎ-ాాబ్శీ అం ఝుటవ% అనే %ు=% కోడ్ ఉన్న స్టిక్కర్ ను డ్రైవర్ వెనుక సీట్ కు ఏర్పాటు చేసుకోవాలని,ఆటో లో సురక్షితంగా ప్రయనిస్తున్నామనే నమ్మకం ప్రయాణికులకు కల్పించాల్సిన బాధ్యత డ్రైవర్ల పై ఉందని అన్నారు. ఆటోలో ప్రయాణించే ప్రయాణికులకు చేయవలసిన భద్రతా గురించి చేయవలసిన చర్యలు ప్రయాణికులు ఆటోలో ప్రయాణిస్తున్న సమయంలో ఆసురక్షితంగా భావించే ఏదైనా పరిస్థితిని సంఘటనలను ఎదుర్కొన్నపుడు ఆటోకి ముద్రించిన "క్యూ అర్ కోడ్"ను స్కాన్ చేయాలని స్కాన్ చేయగానే వెంటనే డ్రైవర్ ఫోటో,వివరాలతో పాటుగా వాహనంకి సంబంధించిన వివరాలు వస్తాయి స్కాన్ చేసిన వ్యక్తి ఫోన్ నెంబర్ యాప్ లో ఎంట్రీ చేసి ట్రేస్ ద లొకేషన్ అని ఎంట్రీ చేయగానే వాటితో పాటుగా ఎమర్జెన్సీ కాల్, ఎమర్జెన్సీ కంప్లైంట్ ఆప్షన్స్ రావడం జరుగుతుందన్నారు. ఎమర్జెన్సీ కాల్ లేదా టెక్ట్ రూపంలో స్పందించినప్పుడు ప్రయాణికులు ప్రయాణిస్తున్న ప్యాసింజర్ వాహనం యొక్క లైవ్ లొకేషన్ సిద్దిపేట పోలీస్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ కి వెళ్తుంది, ఆటోలో ఎక్కినప్పటినుండి దిగేంతవరకు కమాండ్ కంట్రోల్ రూమ్ అధికారులు సిబ్బంది ద్వారా మానిటర్ చేయడం జరుగుతుంది. ఏదైనా సంఘటన జరిగే అవకాశం ఉంటే కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా సమీపంలో పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించగానే ఆ పోలీసులు అక్కడికి వెళ్లి తగు రక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మహిళలు పిల్లలు ప్యాసింజర్లు ఆటో ఎక్కే ముందు



క్యూఆర్ కోడ్ స్కాన్ చేసుకోవాలి ఆటో డ్రైవర్ వివరాలు నెంబర్ తో యుక్తంగా వస్తాయి ఆటోలో ఏదైనా విలువైన వస్తువులు మరిచిపోతే వెంటనే ఆటోను ట్రేస్ అవుట్ చేసి అప్పగించడానికి వీలుంటుంది. గతంలో ఆటో డ్రైవర్ ఏదైనా పోలీస్ కేసులో ఇన్వాల్వ్మెంట్ అయి ఉంటే క్యూఆర్ కోడ్ స్కాన్ చేయగానే థిస్ ఆటో నాట్ సేఫ్, అనే రెడ్ సిగ్నల్ వస్తుంది ఇది ప్రయాణికులకు సేఫ్ జర్నీ చేయడానికి చాలా ఉపయోగపడుతుంది.

ఆటో డ్రైవర్లు ఏదైనా నేరాలకు పాల్పడిన చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన సిసి కెమెరాల ద్వారా కూడా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు ఆటోలో ప్రయాణిస్తున్నప్పుడు డ్రైవర్ ప్రయాణికులతో అసభ్యకరంగా ప్రవర్తించిన,ర్యాష్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్,హిట్ అండ్ రన్ చేసిన ఈ అప్ ద్వారా కంప్లైంట్ చేయవచ్చు. అదేవిదంగా ప్రయాణికులు వారు ప్రయాణిస్తున్న వాహనం కి రేటింగ్ కూడా ఇవ్వవచ్చు అన్నారు.

ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ ట్రాఫిక్ నియంత్రణలో భాగస్వామ్యం కావాలని, ఆటో లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని సూచించారు. అభయ యాప్ ఆటో డ్రైవర్లకు కూడా సేఫ్ ఆటోను ఎవరైనా దొంగలించిన సీసీ కెమెరాల ద్వారా గుర్తుపట్టి ఆటో వెనుక ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేయగానే ఆటో ఎక్కడ ఉంది లొకేషన్ ఎక్కడికి వెళుతున్నది కూడా కనుక్కోవచ్చు ఆటోను త్వరగా పట్టుకోవడానికి ఉపయోగపడుతుంది. ఏదైనా ఒక ఆటో డ్రైవర్ చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలకు పాల్పడితే ఆ ఆటో డ్రైవర్ ను వెంబడే గుర్తించవచ్చు అభయ యాప్ 50/- రూపాయలతో డ్రైవర్ కు యాక్సిడెంట్ డెత్ కు లక్ష రూపాయల ఇన్సూరెన్స్ ఒక సంవత్సరం వరకు వర్తిస్తుంది సంవత్సరం తర్వాత 50 రూపాయలు కట్టి మళ్ళీ రెన్యువల్ చేసుకోవాలి ఇన్సూరెన్స్ వర్తిస్తుంది. చేర్యాల సర్కిల్ పరిధిలో ఉన్న ఆటో డ్రైవర్ల అందరూ అభయ యాప్ గురించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.


# రంగోత్సవంలో సత్తా చాటిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు

పటాన్ చెరు మేజర్ న్యూస్ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లగ్డారం విద్యార్థులు జాతీయస్థాయిలో డ్రాయింగ్ పోటీలో సత్తా చాటి అవార్డులను కైవసం చేసుకున్నారు. సెప్టెంబర్ నెలలో ముంబైకి చెందిన రంగోత్సవ్ సెలబ్రేషన్ ఆర్గనైజేషన్ నిర్వహించిన ఈ పోటీల్లో విద్యార్థులు 100 మంది పాల్గొనగా అందులో 26 మెడల్స్ మరియు మెరిట్ సర్టిఫికెట్స్ సాధించడం జరిగింది. జాతీయస్థాయిలో విద్యార్థులు గెలుపొంది అంతర్జాతీయ స్థాయికి ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయకృష్ణ . ఈ పోటీల్లో భాగంగానే ప్రిన్సిపాల్ జయకృష్ణకు కాంట్రిబ్యూషన్ ఆర్ట్ ఎడ్యుకేషన్ అవార్డు అలాగే ఆర్ట్ టీచర్ గుండు శివకుమార్ కి కళా విభూషణ్ అవార్డు ఆరవ తరగతి శ్రావణి విద్యార్థికి మెరిట్ మెమొంటో మరియు 8 మందికి బంగారు పథకాలు 8 మందికి సిల్వర్ పథకాలు 8 మందికి బ్రోంచి పథకాలు కైవసం చేసుకున్నారు. ఇందులో



గ్రీటింగ్ కార్డ్ మేకింగ్, కోలాజ్ మేకింగ్ ,తంబు ప్రింటింగ్, కలరింగ్ ,కార్టూన్ మేకింగ్ ,హ్యాండ్ రైటింగ్ వీటిలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా వివిధ అవార్డులు పొందిన విద్యార్థులను టీచర్లను పాఠశాలలో ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ ఎగ్జిబిషన్లో కొౌమురెల్లి మల్లన్న



సూర్య మేజర్ న్యూస్ కొౌమురవెల్లి : భక్తులకు స్వామివారి దర్శనం కల్పించాలని మరియు హిందూ ధర్మ ప్రచారంలో భాగంగా హైదరాబాదులోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఆదేశాల మేరకు మన కొౌమురవెల్లి మల్లికార్జున స్వామి వారి విగ్రహం నమూనా ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి బాలాజీ అర్చకులు ఆంజనేయులు మనోహర్ శివ ప్రసాద్ మరియు శివకుమార్ కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాస్ జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమం తేదీలు 8,9, 10 మూడు రోజులపాటు జరుగుతుంది శ్రీ కొౌమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయం మరియు జ్ఞాన సరస్వతి బాసర దేవాలయం ఆంజనేయ స్వామి కొండగట్టు దేవాలయం భద్రకాళి అమ్మవారి దేవస్థానం వరంగల్ కాలేశ్వరం ముక్తేశ్వర స్వామి దేవస్థానం కాలేశ్వరం ఐదు దేవాలయాల దేవతమూర్తుల నమూనా విగ్రహాలు ఏర్పాటు చేశారు. జంట నగరాల భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనగలరు.

# మల్లన్న సన్నిధిలో కార్తీక దీపోత్సవం



సూర్య మేజర్ న్యూస్ కొౌమురవెల్లి: సిద్దిపేట జిల్లా కొౌమురవెల్లి మండల కేంద్రంలో గల ప్రముఖ పుణ్యక్షేత్రమైన మల్లికార్జున స్వామి దేవస్థానం లో కార్తీకమాసం 21వ రోజు పురస్కరించుకొని ప్రదోషకాలం , శ్రీ స్వామివారి మహామడప ఆవరణలో ఉత్సవ మూర్తుల ఎదుట ఈరోజు కార్యక్రమములో భాగముగా మహాగణపతి ప్రార్ధన, గణపతీసూక్తం సర్ప సూక్తము కుమార సూక్తము పవమాన సూక్తము సరస్వతి సూక్తం పారాయణ, గావించి దీపోత్సవం జరపడమైనది ఈ కార్యక్రమములో కొౌమురవెల్లి గ్రామ మహిళలు, మరియు రాష్ట్రంలోని వివిధ ప్రాంతములనుండి వచ్చిన భక్తులు దీపోత్సవంలో పాల్గొని తరించినారు.కార్యానిర్వనాధికారి అనుమతితో, ప్రధాన అర్చకులు గారు పర్యవేక్షణలో ఆలయసిబ్బంది పాల్గొని భక్తులకు అన్ని ఏర్పాట్లు గావించినారు. అనంతరం ఆలయ అర్చకులు కార్యక్రమములో పాల్గొన్న సుహాసినులందరికి ఆశీర్వచనం, తాంబూలం, తీర్ధ ప్రసాదములు అందజేసి ఆశీర్వదించడం జరిగినది.



మేజర్ న్యూస్ కొౌమురవెల్లి : సిద్దిపేట జిల్లా కొమరవెల్లి మండల కేంద్రంలో ఆర్యవైశ్య మండల ఎన్నికలు శుక్రవారం జరిగాయి కొమ-రవెల్లి మండల నూతన అధ్యక్షునిగా ఉప్పల చంద్రశేఖర్ ప్రధాన కార్యదర్శిగా అంబడి పల్లి నాగరాజు సెక్రెటరీగా చింతకింది మల్లయ్య యూత్ అధ్యక్షునిగా అంబటిపల్లి ఈశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల సభ్యులందరూ పాల్గొన్నారు.

# 29న సిద్దిపేటలో పీ.డీ.ఎస్.యు అర్ధ శతాబ్దోత్సవ సభ



సిద్ధిపేట:మేజర్ న్యూస్: ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీ.డీ.ఎస్.యు)ఏర్పడి యాభై సంవత్సరాలవుతున్న సందర్భంగా నవంబర్ 29వ తేదీన సిద్ధిపేటలో పీ.డీ.ఎస్.యు అర్ధ శతాబ్దోత్సవ సభ నిర్వహిస్తున్నట్టు పీ.డీ.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి.శ్రీకాంత్ అన్నారు.శుక్రవారం సిద్ధిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ సర్కిల్లో కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పీ.డీ.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్,టిపిటిఎఫ్ సీనియర్ నాయకుడు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ జార్జిరెడ్డి స్ఫూర్తితో 50 ఏళ్ల కాలంగా పీ.డీ.ఎస్.యూ శాస్త్రీయ విద్య సాధన,కామన్ స్కూల్ కోసం ఉద్యమిస్తుందని అన్నారు.ఎంతోమంది విద్యార్థి ఉద్యమంలో అమరులయ్యారని తెలిపారు.ఈనెల 29న సిద్ధిపేటలో పీ.డీ.ఎస్.యు అర్ధ శతాబ్దోత్సవ సభ నిర్వహిస్తుందని దీనికి ప్రముఖ కవి నందిని సిదారెడ్డి,సినీ నటుడు అభయ్ నవీన్,పీడీఎస్.యు రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ తో పాటు ఉపాధ్యాయులు,మేధావులు, పీ.డీ.ఎస్.యు పూర్వ విద్యార్థులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గు మల్లారెడ్డి,పీడీఎస్.యు పూర్వ విద్యార్థి నాయకులు శేఖర్,పులి రాజు,సంఘం నాయకులు గణేష్,హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనకు ప్రజలకు దీవెన

## ఆరు గ్యారెంటీ ల అమలు పై అద్భుత కళా ప్రదర్శన

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...తెలంగాణలో ప్రజా పాలన ప్రారంభమై ఏడాది కావస్తుండడంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ల ఆదేశాల మేరకు, సమాచార పౌర సంబంధాల శాఖ-జిల్లా పౌర సంబంధాల అధికారి పర్యవేక్షణలో జరుగుతున్న తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల కళాయాత్ర లో భాగంగా ' ప్రజా విజయోత్సవాలు" జిల్లాలోని పలు గ్రామాల్లో నిర్వహిస్తున్నారు. శుక్రవారం కంది మండలంలోని చెర్యాల, చిమ్నాపూర్ గ్రామాలతో పాటు కంది మండల కేంద్రంలో కళా యాత్ర విజయోత్సవ ప్రదర్శన పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణలో ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు తమ 'ఆట - పాట - మాట'ల ద్వారా ప్రజలకు వివరించారు. కళాకారుల పాటలు ప్రజల్ని ఎంతో ఆకట్టుకున్నాయి. సిఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టినటువంటి ఆరు గ్యారంటీల అమలు యొక్క అభివృద్ధి పథాన్ని వివరించడం జరిగింది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ సౌకర్యం, ఐదు వందలకే గ్యాస్ సిలిండర్, రైతులకు రుణమాఫీ, యువ వికాసం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచిత వైద్యం పది లక్షలకు పెంపు వంటి తదితర పథకాలకు సంబంధించి



పాటలు ఆలపించారు. కళాయాత్రలో డి.ఎల్.పి.ఒ,వి.అనిత ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం అనతికాలంలోనే ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. ఇంకా మిగిలిన పథకాల అమలు ఖచ్చితంగా చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక కళాకారుల పట్ల గౌరవంతో ఈ బాధ్యతను అప్పజెప్పిందన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల పై కళాకారుల ప్రదర్శన అద్భుతమని కొనియాడారు. ఈ కళాయాత్రలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆయిదాల సునీల్, డి.రమేష్, ఎన్. దుర్గేష్, ఎస్.మల్లేష్, పి.సంధ్య, ఈ.వినేష్, బి.నవీన్, జి.శంకర్ పాల్గొని కళా ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో సంగారెడ్డి మాజీ ఎంపిపి చేర్యాల ఆంజనేయులు, ప్రజాప్రతినిధులు ఆయా గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### : బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ఈశ్వర్



సిద్ధిపేట:మేజర్ న్యూస్: బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా మహనీయుల ఆశయాలను ప్రతి ఇంటికి చేరవేయాలన్నారు బిఎస్పీ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఈశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగంపల్లి యాదగిరి.
బహుజన సమాజ్ పార్టీ సిద్ధిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు ఓం ప్రకాష్ అధ్యక్షతన సిద్ధిపేట పట్టణంలో శుక్రవారం జరిగిన జిల్లా సమావేశానికి ముఖ్యఅతిథిగా బిఎస్పి రాష్ట్ర కోఆర్డినేటర్ ఈశ్వర్,విశిష్ట అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగంపల్లి యాదగిరి హాజరైయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఎస్పీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని నాయకులకు దిశా నిర్దేశం చేశారు.నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ మహనీయులైన పూలే,అంబేద్కర్, కాన్సిరాంల ఆశయాలను ప్రతి ఇంటికి చేరవేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఎస్పీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి దేగల వెంకటేశ్వర్లు,సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల మల్లేశం ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి ఇనగందుల శంకర్,జిల్లా కార్యదర్శి కొండల్లో నరేష్,సిద్దిపేట అసెంబ్లీ అధ్యక్షుడు పుల్లూరు ఉమేష్, అసెంబ్లీ ఇన్చార్జ పంగబాబు, గజ్వేల్ అసెంబ్లీ అధ్యక్షుడు కానుగుల రమణాకర్,హుస్నాబాద్ అసెంబ్లీ అధ్యక్షుడు వేల్పుల రాజు, కనక ప్రసాద్,సిద్దిపేట అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సంపత్,నంగునూరు మండలాధ్యక్షుడు ముంద్రాతి లింగం,సిద్దిపేట రూరల్ మండలాధ్యక్షుడు కర్రె హరికిరణ్, సిద్దిపేట పట్టణాధ్యక్షుడు గోపాలపురం ప్రసాద్,స్థానిక బిఎస్పి నాయకులు పాల్గొన్నారు.

# బాధితులకు సెల్ ఫోన్ అప్పగించిన మద్దూర్ ఎస్సై షేక్ మహబూబ్




మద్దూర్/మేజర్ న్యూస్. : మండలంలోని రేబర్తి సలకాపూర్ గ్రామాలకు చెందిన సెల్ఫోన్ బాధితులు చెట్కూరి రాజు గవ్వల శ్రీనివాస్ లు తమ వ్యక్తిగత పనులపై వెళ్తున్న క్రమంలో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి శుక్రవారం బాధితులకు అప్పగించినట్లు మద్దూర్ ఎస్సై షేక్ మహబూబ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై షేక్ మహబూబ్ మాట్లాడుతూ మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల గ్రామాల ప్రజలు ఎవరైనా ఫోన్ పోగొట్టుకున్నట్లయితే వెంటనే మద్దూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్ గుర్తించవచ్చని సూచించారు.

# హత్య కేసులో నిందితుడు అరెస్ట్

### తూప్రాన్ సీఐ రంగ కృష్ణ



తూప్రాన్ :మేజర్ న్యూస్ : తూప్రాన్ సర్కిల్ పరిధిలోని వ్యక్తులు వ్యక్తుల మధ్య గొడవపడి హత్య చేసిన సంఘటనలు నిందితుని అరెస్టు చేసినట్లు రంగా కృష్ణ తెలిపారు, తూప్రాన్ సర్కిల్ పరిధిలోని మనోరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో కళ్ళకల్ గ్రామంలో ఈనెల 16 శనివారం రాత్రి సమయంలో ప్రమోద్ కుమార్ పాశ్వాన్ అనే వ్యక్తి హత్యకు సంబంధించి కేసు చేదించిన విషయం తెలిపారు, కాలకల్ గ్రామంలో శ్రీరామ్ పాండరీ అనే వ్యక్తి ఒక గృహ నిర్మానించే క్రమంలో ప్రమోద్ పాశ్వాన్ గుత్తిదారుకు ఇవ్వడం జరిగింది దీనిలో భాగంగా ప్రమోద్ పాశ్వాన్ బిట్టు కుమార్ అతని భార్యను పనిలో పెట్టుకుని ఇల్లు నిర్మిస్తున్న ఇంటిలోనే చనిపోయిన వ్యక్తి ప్రమోద్ పాశ్వాన్ బిట్టు కుమార్ అతని భార్య పూజ ను కొన్ని రోజుల నుంచి ప్రమోద్ పాశ్వాన్ అనే వ్యక్తి బిట్టు కుమార్ యొక్క భార్య అయినటువంటి పూజను అసభ్యంగా ప్రవర్తించడం మందలించారు, అప్పటి నుండి కూడా అతని భార్యతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నానని చెప్పిన వినకుండా నువ్వేంది చేసేది అని చెప్పడంతో బిట్టు కుమార్ బీహార్ సంబంధించిన వ్యక్తికి కోపం వచ్చి అక్కడ ఉన్న కట్టెతో నాలుగు సార్లు కొట్టి చనిపోవడంతో భార్య పిల్లలను తీసుకొని అక్కడి నుండి వెళ్లిపోయారు బిట్టు కుమార్ అనే వ్యక్తి పట్టుకొని రిమాండ్ కు తరలించినట్లు చెప్పారు. మనోరబాద్ ఎస్సై సుభాష్ గౌడ్ ఐడి పార్టీ సిబ్బంది గోవర్ధన్ శ్రీనివాస్ రాథోడ్ కృష్ణ కానిస్టేబుళ్లను అభినందించారు.

# తూప్రాన్ లో సర్వసభ సమావేశం

### - 13వ వార్డు రోడ్డు వెడల్పు కోసం తీర్మానం
### : మున్సిపల్ చైర్ పర్సన్ మామిళ్ల జ్యోతి కృష్ణ




తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ కార్యాలయం లో సాధారణ సర్వసభ సమావేశం నిర్వహించారు, మున్సిపల్ చైర్ పర్సన్ మామిళ్ల జ్యోతి కృష్ణ వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సాధారణ సర్వసభ సమావేశం నిర్వహించారు, ముందుగా మున్సిపల్ మేనేజర్ రఘువరన్ అజెండా అంశాలు చదివి వినిపించారు, తూప్రాన్ మున్సిపాలిటీలోని పలు అభివృద్ధి పనులపై తీర్మానించారు, 2వ వార్డులో వైకుంఠధానికి గేటు ఏర్పాటు చేయడం కోసం సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లపై పైకప్పు వేయడం మరియు అల్లాపూర్ లో వాటర్ ట్యాంక్ కి ఓవర్ ఫుల్ పైప్ లైన్ ఏర్పాటు చేయడం కోసం అన్ని వార్డులలో సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ రానేజీ పనులను 13వ వార్డులో రోడ్డు వెడల్పు పనుల కోసం ఆమోదం తెలిపారు, మరియు సీసీ రోడ్డు వేయడం జరిగిందని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి, మేనేజర్ రఘువరన్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు,

# ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం మాలల మహాపాదయాత్ర



దుబ్బాక ( అర్ సి) దుబ్బాక మేజర్ న్యూస్: జాతీయ మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ అక్టోబర్ 25, 2024 భద్రాచలం నుండి హైదరాబాద్ కు డిసెంబర్ 01,2024 వరకు 38 రోజులు 1000,కిలోమీటర్లు 16, జిల్లాలో 35 నియోజక వర్గాలు పాదయాత్ర చేయడం జరుగుతుందనిక అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కాల్వ లింగం అన్నారు. శుక్రవారం సాయంత్రం ధర్మారం నుండి రాత్రి కి పాదయాత్ర దుబ్బాక కు చేరుకోవడం జరిగిందన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కాల్వ లింగం 14వార్డ్ కౌన్సిలర్ ఆస యాదగిరి మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ అస స్వామి పిఎస్ సిఎస్ వైస్ చైర్మన్ కాల్వ నరేష్ 9వార్డ్ కౌన్సిలర్ బత్తుల స్వామి అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు బావాజీ రమేష్ కార్యదర్శి అస శేఖర్ సహాయ కార్యదర్శి, బావాజీ శ్రీనివాస్ కోశాధికారి ప్రభాకర్ సంఘ సభ్యులు అస బక్కులు తునీకి సురేష్ నర్సింలు దయాకర్ శ్రీకాంత్ శ్రీధర్ నవీన్ స్వామి తదితరులు పాల్గొన్నారు.